మధ్యప్రదేశ్‌లో హోరాహోరీ

- రాజస్థాన్‌లో బీజేపీకి మొగ్గు
- ఛత్తీస్‌గఢ్‌లో మళ్లీ కాంగ్రెస్
- మిజోరంలో హంగ్ అసెంబ్లీ
- ఎగ్జిట్ పోల్స్ అంచనా
- డిసెంబర్ 3న ఓట్ల లెక్కింపు

న్యూఢిల్లీ, నవంబర్ 30: సార్వత్రిక ఎన్నికలకు సెమీఫైనల్స్‌గా భావిస్తున్న ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ గురువారంతో ముగిసింది. డిసెంబర్ 3న ఫలితాలు వెలువడనున్నాయి. గురువారం ఎగ్జిట్ పోల్స్ వెల్లడయ్యాయి. రాజస్థాన్‌లో ఈ సారి కాంగ్రెస్ అధికారాన్ని కోల్పోతుందని ఎగ్జిట్ పోల్స్ అంచనావేశాయి. మధ్యప్రదేశ్‌లో కాంగ్రెస్, బీజేపీల మధ్య పోటీ నువ్వా-నేనా అన్నట్టు నెలకొన్నది. ఛత్తీస్‌గఢ్‌లో స్వల్ప మెజార్టీతో కాంగ్రెస్ అధికారాన్ని కైవసం చేసుకుంటుందని ఎగ్జిట్ పోల్స్ పేర్కొన్నాయి. 40 స్థానాలున్న మిజోరంలో అధికార ఎంఎన్ఎఫ్-విపక్ష జెడ్‌పీఎం మధ్య గట్టి పోటీ నెలకొన్నది. ఇక్కడ హంగ్ ఏర్పడుతుందని విశ్లేషకులు అంచనావేస్తున్నారు.

మధ్యప్రదేశ్‌లో నువ్వా నేనా

మధ్యప్రదేశ్‌లో మొత్తం 230 అసెంబ్లీ స్థానాలకు నవంబర్ 17న ఎన్నికలు ముగిశాయి. గతంతో పోలిస్తే ఈ సారి రాష్ట్రంలో రికార్డ్‌స్థాయిలో పోలింగ్ నమోదైంది. 2018లో 75.63శాతం పోలింగ్ జరగ్గా, ఈసారి 77.15శాతం నమోదైంది. రాష్ట్రంలో 2003 నుంచి సుదీర్ఘకాలంగా బీజేపీ అధికారంలో ఉంది. 2018లో అనూహ్యంగా కాంగ్రెస్ గెలుపొందినా, ఆపరేషన్ 'కమల్'తో కాంగ్రెస్ సర్కార్‌ను బీజేపీ కూల్చింది. దీంతో శివరాజ్ సింగ్ చౌహాన్ నేతృత్వంలో బీజేపీ ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసింది. ఈ సారి రెండు పార్టీల మధ్య గట్టి పోటీ నెలకొంది.

గెహ్లాట్‌కు షాక్

రాజస్థాన్‌లో అశోక్ గెహ్లాట్ సర్కార్‌కు గట్టి షాక్ తగిలే సూచనలు కనపడుతున్నాయి. ఈ రాష్ట్రంలో మొత్తం 200 అసెంబ్లీ స్థానాలకుగానూ 199 స్థానాల్లో ఎన్నికలు జరిగాయి. అధికారం కైవసం చేసుకోవాలంటే 100 స్థానాల్లో విజయం సాధించాలి. ఎడారి రాష్ట్రంలో ప్రతి ఐదేండ్లకోమారు ప్రభుత్వాన్ని మార్చే సంప్రదాయముంది. గురువారం వెలువడ్డ ఎగ్జిట్ పోల్స్ కూడా ఈ సారి ప్రభుత్వం మారుతుందనే అంచనావేశాయి.

ఛత్తీస్‌గఢ్‌లో కాంగ్రెస్‌కు ఊరట

ఛత్తీస్‌గఢ్‌లో స్వల్ప మెజార్టీతో హస్తం పార్టీ అధికారాన్ని నిలుపుకుంటుందని ఎగ్జిట్ పోల్స్ పేర్కొన్నాయి. 90 స్థానాలున్న ఈ రాష్ట్రంలో కాంగ్రెస్ మళ్లీ అధికారంలోకి వచ్చే అవకాశముందని అంచనావేశాయి. గత ఎన్నికల్లో కేవలం 15 స్థానాలకు పరిమితమైన బీజేపీకి ఈసారి మరిన్ని స్థానాలు దక్కనున్నాయి.

మిజోరంలో హంగ్ తప్పదా..

40 స్థానాలున్న మిజోరంలో ఓటర్లు ఎటువైపు

ఉన్నారన్నది ఎగ్జిట్ పోల్స్ తేల్చలేకపోయాయి. అధికార మిజో నేషనల్ ఫ్రంట్ (ఎంఎన్ఎఫ్), జోరం పీపుల్స్ మూవ్‌మెంట్ (జెడ్‌పీఎం) మధ్య ప్రధాన పోటీ ఉన్నట్టు తెలుస్తున్నది. జాతీయ పార్టీలైన కాంగ్రెస్, బీజేపీల ప్రభావం ఇక్కడ పెద్దగా లేదు. బీజేపీకి ఒకటో రెండు స్థానాలు దక్కుతాయని, కాంగ్రెస్ కొన్ని స్థానాల్లో ప్రభావం చూపుతుందని ఎగ్జిట్‌పోల్స్ అంచనావేశాయి.

మధ్యప్రదేశ్ (మొత్తం స్థానాలు- 230 మెజార్టీ మార్క్-116)

	బీజేపీ	కాంగ్రెస్	ఇతరులు
ఇండియాటుడే-యాక్సిస్	140-162	68-90	0-3
మై ఇండియా టైమ్స్‌నౌ-ఈటీజీ రిసెర్చ్	105-117	109-125	1-5
ఏబీపీ-సీ ఓటర్	88-112	113-137	2-8
రిపబ్లిక్-మ్యాట్రిజ్	118-130	97-107	0-2
న్యూస్24-టుడేస్ చాణక్య	139-163	62-86	1-9
జన్‌కీ బాత్	100-123	102-125	0-5
టీవీ9 భారతవర్ష్- పోల్‌స్ట్రాట్	106-116	111-121	0-6

ఛత్తీస్‌గఢ్ (మొత్తం స్థానాలు-90 మెజార్టీ మార్క్-46)

	కాంగ్రెస్	బీజేపీ	ఇతరులు
ఇండియాటుడే-యాక్సిస్	40-50	36-46	1-5
మై ఇండియా టైమ్స్‌నౌ-ఈటీజీ రిసెర్చ్	48-56	32-40	2-4
ఏబీపీ-సీ ఓటర్	41-53	36-48	0-4
రిపబ్లిక్-మ్యాట్రిజ్	44-52	34-42	0-2
న్యూస్24-టుడేస్ చాణక్య	49-65	25-41	0-3
జన్‌కీ బాత్	42-53	34-45	0-3
టీవీ9 భారతవర్ష్- పోల్‌స్ట్రాట్	40-50	35-45	0-3

రాజస్థాన్ (మొత్తం స్థానాలు -199 మెజార్టీ మార్క్-100)

	బీజేపీ	కాంగ్రెస్	ఇతరులు
ఇండియాటుడే-యాక్సిస్	80-100	86-106	9-18
మై ఇండియా టైమ్స్‌నౌ-ఈటీజీ రిసెర్చ్	108-128	56-72	13-21
ఏబీపీ-సీ ఓటర్	94-114	71-91	9-19
రిపబ్లిక్-మ్యాట్రిజ్	115-130	65-75	12-19
న్యూస్24-టుడేస్ చాణక్య	77-101	89-113	2-16
జన్‌కీ బాత్	100-122	62-85	14-15
టీవీ9 భారతవర్ష్- పోల్‌స్ట్రాట్	100-110	90-100	5-15

మిజోరం (మొత్తం స్థానాలు-40 మెజార్టీ మార్క్-21)

	ఎంఎన్ఎఫ్	కాంగ్రెస్	జెడ్‌పీఎం	బీజేపీ
ఇండియాటుడే-యాక్సిస్	3-7	2-4	28-35	0-2
మై ఇండియా టైమ్స్‌నౌ-ఈటీజీ రిసెర్చ్	14-18	9-13	10-14	0-2
ఏబీపీ-సీ ఓటర్	15-21	2-8	12-18	0
రిపబ్లిక్-మ్యాట్రిజ్	17-22	7-10	7-12	1-2
ఇండియా టీవీ సీఎన్ఎక్స్	14-18	8-10	12-16	0-2
జన్‌కీ బాత్	10-14	5-9	15-25	0-2
ఎన్‌డీటీవీ పోల్ ఆఫ్ పోల్	14	17	7	1

రైతులపై హర్యానా బీజేపీ మంత్రి చౌకబారు వ్యాఖ్యలు

న్యూఢిల్లీ: రైతు నాయకులపై హర్యానా వ్యవసాయ శాఖ మంత్రి, బీజేపీ నేత జేపీ దలాల్ అనుచిత వ్యాఖ్యలు చేశారు. 'ఇక్కడ ధర్నా చేసే కొందరు క్రిమినల్ కేసులు ఎదుర్కొంటున్నారు. కొందరు తప్పుడు పనులు చేశారు. కొందరి భార్యలు ఇతరులతో కలిసి పారిపోయారు. వారి భార్యలు కూడా వారి మాట వినరు. అయినా వారు మొత్తం రైతులందరి బాధ్యత తీసుకుంటున్నారు' అని భివానీ జిల్లాలో ఆదివారం జరిగిన ఓ కార్యక్రమంలో ఆయన వ్యాఖ్యానించారు. మంత్రి వ్యాఖ్యలపై సంయుక్త్ కిసాన్ మోర్చా(ఎస్కేఎం) ఆగ్రహం వ్యక్తం చేసింది. ఆయనను వెంటనే పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేసింది. పంచకులలో జరిగిన ఒక సమావేశంలో ఎస్కేఎం, కేంద్ర కార్మిక సంఘాలు ఈ మేరకు తీర్మానం చేశాయి. మంత్రి వెంటనే తన పదవికి రాజీనామా చేసి క్షమాపణలు చెప్పాలని ఎస్కేఎం డిమాండ్ చేసింది. రైతుల ఉద్యమాన్ని తక్కువ చేసి చూపేలా, మహిళల గౌరవాన్ని కించపరిచేలా మంత్రి వ్యాఖ్యానించారని దుయ్యబట్టింది.

జాతీయ గీతానికి అవమానం

12 మంది బీజేపీ ఎమ్మెల్యేలపై ఎఫ్ఐఆర్

కోల్‌కతా: అసెంబ్లీ ఆవరణలో జాతీయ గీతాన్ని అవమానించిన 12 మంది బెంగాల్ బీజేపీ ఎమ్మెల్యేలపై ఎఫ్ఐఆర్ నమోదైంది. వీరిలో అసెంబ్లీలో ప్రతిపక్ష నేత సువేందు అధికారి, పార్టీ చీఫ్ విప్ మనోజ్ టిగ్గా కూడా ఉన్నారు. వివిధ పథకాలకు కేంద్రం నుంచి రావాల్సిన నిధులు రాకపోవడాన్ని నిరసిస్తూ అసెంబ్లీ ఆవరణలోని అంబేద్కర్ విగ్రహం వద్ద బుధవారం ముఖ్యమంత్రి మమతా బెనర్జీ సహా ఆ పార్టీ ఎమ్మెల్యేలు నిరసన చేపట్టారు. వీరి ఆందోళన ముగుస్తున్న సమయంలో సువేందు అధికారి నేతృత్వంలోని బీజేపీ ఎమ్మెల్యేల బృందం మెగా ర్యాలీ కోసం అసెంబ్లీ ఆవరణకు చేరుకుంది. నిరసన చేస్తున్న తృణమూల్ ఎమ్మెల్యేలను చూపిస్తూ 'దొంగలు', 'దొంగలు' అని నినాదాలు చేశారు. దీనిని తీవ్రంగా పరిగణించిన సీఎం మమత జాతీయ గీతాన్ని అవమానించారని స్పీకర్ బిమన్ బందోపాధ్యాయకు ఫిర్యాదు చేశారు. ఆ తర్వాత ఆయన ఆదేశాలకు తోడు ముగ్గురు టీఎంసీ ఎమ్మెల్యేల ఫిర్యాదుతో 12 మంది బీజేపీ ఎమ్మెల్యేపై ఎఫ్ఐఆర్ నమోదైంది.

97 తేజస్ జెట్ల కొనుగోలుకు గ్రీన్‌సిగ్నల్

న్యూఢిల్లీ, నవంబర్ 30: 97 తేజస్ తేలికపాటి ఎయిర్‌క్రాఫ్టులు, 156 తేలికపాటి ప్రచండ్ హెలికాప్టర్ల కొనుగోలుకు గురువారం కేంద్రం ప్రాథమిక ఆమోదం తెలిపింది. దీని ద్వారా త్రివిధ దళాల సామర్థ్యాన్ని పెంపొందించాలని నిర్ణయించినట్టు అధికారులు తెలిపారు. మొత్తం కొనుగోళ్లలో రూ.2.23 లక్షల కోట్ల విలువైన 98 శాతం ఆర్డర్‌ను దేశీయ పరిశ్రమల నుంచే కొనుగోలు చేస్తామని వెల్లడించారు. సుఖోయ్ ఎస్-30 ఫైటర్ ఫ్లీట్‌ను అప్‌గ్రేడ్ చేయాలన్న వైమానిక దళ ప్రతిపాదనకు రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అధ్యక్షతన సమావేశమైన రక్షణ కొనుగోళ్ల మండలి(డీఏసీ) ఆమోదం తెలిపింది. టీ-90 ట్యాంకుల కోసం ఆటోమేటిక్ టార్గెట్ ట్రాకర్, డిజిటల్ బాలిస్టిక్ కంప్యూటర్, రెండు రకాల యాంటీ-టాంక్ ఆయుధాలను, మీడియం రేంజ్ యాంటీ-షిప్ మిస్సైళ్ల కొనుగోలుకు కూడా డీఏసీ ఆమోదం తెలిపింది.

తల్లి శవంతో ఏడాదిగా జీవనం

వారణాసి, నవంబర్ 30: ఉత్తరప్రదేశ్‌లోని వారణాసిలో దిగ్భ్రాంతికర సంఘటన జరిగింది. ఇద్దరు అక్కాచెల్లెళ్లు తమ తల్లి శవంతో ఏడాదిపాటు నివసించారు. అయితే గత వారం రోజులుగా ఆ అక్కాచెల్లెళ్లు ఇద్దరూ బయటకు రాకపోవడంతో పొరుగువారికి అనుమానం వచ్చి పోలీసులకు ఫిర్యాదుతో ఈ విషయం వెలుగులోకి వచ్చింది. పోలీసుల కథనం ప్రకారం ఆ ఇద్దరు మహిళల తల్లి గత ఏడాది డిసెంబర్‌లో చనిపోయారు. కానీ ఆమె కూతుళ్లిద్దరూ తల్లికి అంతిమ సంస్కారాలు నిర్వహించకుండా తమ ఇంట్లోనే ఒక గదిలో ఉంచి తాళం వేశారు. అయితే వారం నుంచి మృతురాలి కూతుళ్లిద్దరూ బయటకు రాకపోవడంతో పొరుగువారు పోలీసులకు ఫిర్యాదు చేశారు. వాళ్లు వచ్చి తలుపులు బద్దలు కొట్టి చూడగా కుళ్లిపోయిన శవం పక్కన ఆమె కూతుళ్లిద్దరూ కూర్చొని కనిపించారు.

ఒడిశాలో అరుదైన నల్ల చిరుతలు గుర్తింపు

ఒడిశాలో రెండు అరుదైన నల్ల చిరుతలను గుర్తించారు. ఈ చిరుతల చిత్రాలను ఆ రాష్ట్ర పీసీసీఎఫ్ సుశాంత నందా ఎక్స్‌లో పోస్ట్ చేశారు. అయితే చిరుతల భద్రత దృష్ట్యా అవి కనిపించిన ప్రదేశం వివరాలను ఆయన వెల్లడించలేదు. పులుల గణన సందర్భంగా తమ రాష్ట్రంలో ఉత్కంఠ కలిగించే, ఊహించని వన్యప్రాణులు ఉన్నట్లు తెలిసిందని ఆయన తెలిపారు. 'ఒక ఆడ, ఒక మగ నల్ల చిరుతను రెండు విభిన్న ప్రదేశాల్లో గుర్తించాం. ఇది అసహజమేమీ కాదు. గతంలోనూ ఇలాంటి చిరుతలు రెండు రాష్ట్రంలో కనిపించాయి' అని ఆయన తెలిపారు. జన్యు ఉత్పరివర్తనాల వల్ల చిరుతలు నల్ల రంగుతో జన్మిస్తాయని అన్నారు.

హాటెస్ట్ ఇయర్‌గా 2023

డబ్ల్యూఎంవో వెల్లడి

దుబాయ్: అత్యధిక ఉష్ణోగ్రతల్లో 2023దే రికార్డు అని ఐక్యరాజ్యసమితికి చెందిన డబ్ల్యూఎంవో వెల్లడించింది. పారిశ్రామికీకరణ జరగడానికి పూర్వం ఉష్ణోగ్రతల కన్నా ఈ ఏడాది ఉష్ణోగ్రతలు సగటున 1.4 డిగ్రీల సెల్సియస్ పెరిగినట్లు తెలిపింది. 2015నాటి పారిస్ వాతావరణ ఒప్పందం ప్రకారం ఈ శతాబ్దాంతానికి ఉష్ణోగ్రత పెరుగుదల ఒక డిగ్రీలో పదో వంతుకు పరిమితం చేయవలసి ఉందని చెప్పింది. ఈ ఏడాది ప్రారంభంలో ఎల్‌నినో, పసిఫిక్ మహాసముద్రం వేడెక్కడం వంటివాటి వల్ల వచ్చే ఏడాది సగటు ఉష్ణోగ్రతలో పెరుగుదల 1.5 డిగ్రీల సెల్సియస్ దాటిపోవచ్చునని తెలిపింది. ఐక్యరాజ్య సమితి వార్షిక వాతావరణ సదస్సులో ఈ నివేదికను విడుదల చేసింది.

అమెరికా మాజీ విదేశాంగ మంత్రి కిసింజర్ కన్నుమూత

వాషింగ్టన్: నోబెల్ పురస్కార గ్రహీత, అమెరికా మాజీ విదేశాంగ మంత్రి హెన్రీ కిసింజర్(100) బుధవారం కనెక్టికట్‌లోని తన ఇంట్లో మరణించారు. మరణానికి గల కారణాలను ఆయన కన్సల్టింగ్ ఏజెన్సీ వెల్లడించలేదు. అమెరికా చరిత్రలో అత్యంత ప్రభావిత విదేశాంగ మంత్రిగా కిసింజర్ పేరు గడించారు. 1970 దశకంలో అమెరికా విదేశాంగ విధానానికి పర్యాయ పదంగా నిలిచారు. మొదట హార్వర్డ్ యూనివర్సిటీలో అధ్యాపకుడిగా పనిచేసిన ఆయన ఆ తర్వాత జాతీయ భద్రతా సలహాదారుగా పనిచేశారు. 1973-77 మధ్య అమెరికా విదేశాంగ మంత్రిగా పనిచేశారు. వియత్నాం యుద్ధంలో అమెరికా సైన్యం ప్రమేయానికి ముగింపు పలకడంలో సహాయపడినందుకు 1973లో ఆయనకు నోబెల్ శాంతి బహుమతి లభించింది. చైనా-అమెరికా మధ్య సత్సంబంధాలకు ఆయన కృషి చేశారు.

అమెరికా ఆరోపణలు ఆందోళనకరం

పన్నూన్ హత్యకు కుట్రపై భారత్ స్పందన

న్యూఢిల్లీ: ఖలిస్తాన్ ఉగ్రవాది గురుపత్వంత్ సింగ్ పన్నూన్ హత్యాయత్నంపై అమెరికా చేసిన ఆరోపణల్ని సీరియస్‌గా తీసుకుంటున్నట్టు భారత్ విదేశాంగ శాఖ ప్రకటించింది. అమెరికా ఫెడరల్ ప్రాసిక్యూటర్స్ చేసిన ఆరోపణలు.. తమను ఆందోళనకు గురిచేశాయని, దీనిపై భారత్ అత్యున్నత స్థాయి కమిటీ విచారణ జరుపుతున్నదని విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి అరిందమ్ బాగ్చీ గురువారం మీడియా ముఖంగా వెల్లడించారు. 'అమెరికా కోర్టులో కేసు నమోదైంది. భారత నిఘా అధికారి, భారతీయ పౌరుడు హత్య కుట్రలో భాగస్వామైనట్టు నేరారోపణలు నమోదయ్యాయి. ఇలాంటి కుట్ర పూరితమైన చర్యలు భారత ప్రభుత్వ విధానానికి విరుద్ధం. అమెరికా ఆరోపణలు మమ్మల్ని ఆందోళన కలిగించాయి. దీనిపై విచారణ జరుపుతున్నాం' అని బాగ్చీ అన్నారు. అమెరికా గడ్డపై భారత నిఘా అధికారి, నిఖిల్ గుప్తాలు పన్నూన్ హత్యకు కుట్ర చేశారని పేర్కొంటూ న్యూయార్క్ కోర్టులో కేసు నమోదైన సంగతి తెలిసిందే.

ఎన్ఐటీ శ్రీనగర్‌లో ఉద్రిక్తత

మతపరమైన పోస్ట్‌పై విద్యార్థుల ఆందోళన

శ్రీనగర్: శ్రీనగర్‌లోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఎన్ఐటీ) వద్ద ఉద్రిక్తత నెలకొంది. ఓ విద్యార్థి మతపరమైన అంశాలపై సోషల్ మీడియాలో ఓ పోస్ట్ చేయడంతో విద్యార్థులు ఆందోళనకు దిగారు. ఈ ఆందోళనలు ఇతర విద్యాసంస్థలకు కూడా వ్యాపించాయి. దీంతో అప్రమత్తమైన ఎన్ఐటీ పరిపాలన విభాగం విద్యార్థులకు శీతాకాల సెలవులను ముందుగానే ప్రకటించింది. గురువారం నుంచే ఈ సెలవులు అమల్లోకి వస్తాయని, విద్యార్థులు తక్షణమే హాస్టళ్లను ఖాళీ చేయాలని ఆదేశించింది. వాయిదా పడిన పరీక్షలను సెలవుల అనంతరం నిర్వహిస్తామని వెల్లడించింది. అయితే ఉన్నపళంగా హాస్టళ్లను ఖాళీ చేయాలని ఆదేశించడంతో ఎన్ఐటీలో చదువుతున్న దాదాపు 300 మంది తెలుగు విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సొంతూళ్లకు వెళ్దామంటే సమయానికి రైళ్లు కూడా అందుబాటులో లేవని, ఇప్పటికిప్పుడు ఎటు వెళ్లాలని ప్రశ్నిస్తున్నారు.

బీజేపీకి రూ.720 కోట్ల విరాళాలు

న్యూఢిల్లీ: బీజేపీకి 2022-23 ఆర్థిక సంవత్సరంలో రూ.719.83 కోట్ల విరాళాలు వచ్చాయి. వివిధ సంస్థలు, ఎలక్టొరల్ ట్రస్టులు, వ్యక్తులు, ఆ పార్టీ ఎమ్మెల్యేలు, ఎంపీలు ఈ నిధులను అందజేశారు. ఆ పార్టీ సమర్పించిన వివరాలను ఎన్నికల కమిషన్ గురువారం ప్రజలకు అందుబాటులో ఉంచింది. ప్రుడెంట్ ఎలక్టొరల్ ట్రస్ట్ నుంచి బీజేపీకి రూ.254.75 కోట్లు విరాళంగా అందినట్లు ఈ నివేదిక పేర్కొంది.

ఎంపీల విదేశీ ఆతిథ్య స్వీకరణకు అనుమతి తప్పనిసరి

న్యూఢిల్లీ: వ్యక్తిగత పనులపై విదేశాలకు వెళ్లే ఎంపీలు విదేశీ ఆతిథ్యం పొందడంపై రాజ్యసభ పలు ఆంక్షలు విధించింది. అలాంటి సందర్భంలో ఎంపీలు తప్పక కొన్ని మార్గదర్శకాలు పాటించాలని, ముందుగా కేంద్ర ప్రభుత్వ అనుమతి తీసుకోవాలని గురువారం రాజ్యసభ నోటిఫికేషన్ జారీ చేసింది. ముఖ్యంగా నైతిక విలువల నిబంధనలు తప్పక పాటించాలని, వారి అధికార విధులను ప్రభావితం చేసేలా ఎలాంటి బహుమతులు స్వీకరించరాదని పేర్కొంది. టీఎంసీ ఎంపీ మొయిత్రాపై వచ్చిన ఆరోపణల నేపథ్యంలో రాజ్యసభ ఈ కొత్త నిబంధనావళిని నోటిఫై చేసింది.



సప్తగిరి 70 - ఆర్.టి.సి.క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00
కుమార్ 70 - కాచిగూడ 11.30,2.30,6.30,9.30
INOX అశోక - వైజంక్షన్ 6.45PM | Cinepolis డి.ఎస్.ఎల్.- ఉప్పల్ 8.00PM
INOX బి.ఎస్.ఎమ్ - మదీనాగూడ 4.55PM | ASIAN సిటీ స్క్వేర్ - ఉప్పల్ 1.00PM
Cinepolis మంజీర మాల్ - కూకట్‌పల్లి 10.00AM | ASIAN ఎం.జె.ఆర్ - నారపల్లి 12.40PM
PVR ఫోరంమాల్ - కూకట్‌పల్లి 10.50PM | జెపి - చందానగర్ 4.10PM
PVR గల్లేరియా - పంజాగుట్ట 10.55PM | MULTIPLEX విజయలక్ష్మి - ఎల్‌బినగర్ 11.15AM
PVR పివిఆర్ - ఎర్రమంజిల్ 5.15PM | GPR బిపిఆర్ - కూకట్‌పల్లి 11.15PM
PVR పివిఆర్ - మూసారాంబాగ్ 12.40PM | PLATINUM ప్లాటినమ్ - అమీర్‌పేట్ 7.30PM
Cinepolis మంత్రామాల్ - అత్తాపూర్ 10.10AM | PLATINUM ప్లాటినమ్ - గచ్చిబౌలి 8.30PM
Cinepolis CCPL - మల్కాజ్‌గిరి 5.45PM
పివిఆర్ యస్2 ఎ/సి - వరంగల్ | ఏషియన్ తిరుమల - సూర్యాపేట్ | అన్నపూర్ణ ఎ/సి - జమ్మికుంట
ఏషియన్ శ్రీదేవి - హన్మకొండ | పివిఆర్ వేణు - నిజామాబాద్ | ఆనంద్ ఎ/సి - భూపాలపల్లి
లక్ష్మి ఎ/సి - మహబూబాబాద్ | ఉషాప్రసాద్ ఎ/సి - నిజామాబాద్ | మిరాజ్ ఎ/సి - రాయచూర్
పరమేశ్వరి ఎ/సి - కొత్తగూడెం | వెంకటేశ్వర - మంచిర్యాల | శివే 70 ఎ/సి - కొప్పల్
వెంకటేశ్వర ఎ/సి - కరీంనగర్ | శాంతి ఎ/సి - పాల్వంచ | లక్ష్మి 70 ఎ/సి - కర్టగి
న్యూఅశోక ఎ/సి - గోదావరిఖని | శ్రీరమణ - నాగర్‌కర్నూల్ | కొడాలసంగమేశ్వర - సింధనూర్
శ్రీనివాస ఎ/సి - జగిత్యాల | వెంకటరమణ - జడ్చర్ల | శివమాత ఎ/సి - సిరివార్
ఎఐడి ఎ/సి - మహబూబ్‌నగర్ | శ్రీదేవి 70 ఎ/సి - కొత్తకోట | అమర్ ఎ/సి - గంగావతి
వెంకటేశ్వర ఎ/సి - వనపర్తి | భువనేశ్వరి 70 ఎ/సి - ఐజా | శరణబసవేశ్వర ఎ/సి - మస్కి
యస్ఎఎస్ మల్టిప్లెక్స్ - గద్వాల | వెంకటరమణ - సిరిపూర్‌కాగజ్‌నగర్ | అనంద్ ఎ/సి - దేవదుర్గ
పివిఎన్ ఎనీమ్యాక్స్ - నల్గొండ | కమల 70 ఎంఎం ఎ/సి - బైంసా | సంతి ఎ/సి - కనకగిరి
వెంకటేశ్వర ఎ/సి - కోదాడ | మారుతి ఎ/సి - కుస్టిగి



AMB CINEMAS GACHHIBOWLI | AAA CINEMAS AMEERPET | PRASADS NTR GARDENS
PVR•INOX: SUJANA FORUM PRESTIGE MALL - KPHB | INORBIT MALL - CYBERABAD | ICON NEXT GALLERIA MALL - MADHAPUR | PLAY HOUSE NEXT GALLERIA - PAJAGUTTA | CENTRAL MALL - PANJAGUTTA | NEXT GALLERIA - IRRUM MANZIL | RK MALL - BANJARA HILLS | MOOSRAM BAGH | ATRIUM - GACHIBOWLI | PRESTON PRIME - GACHIBOWLI | S2 CINEMAS - MALLAPUR | GVK ONE - BANJARA HILLS | MP MALL - KACHIGUDA | GSM MALL - MADINAGUDA | SATTVA NECKLACE MALL - KAVADIGUDA | ASHOKA ONE MALL - KUKATPALLY Y JUNCTION
MIRAJ CINEMAS: SHALINI SHIVANI - KOTHAPET | BALANAGAR CHINTAL | GEETHA - CHNADRA NAGAR | CINETOWN - MIYAPUR | RAGHAVENDRA - MALKAJGIRI
Cinepolis: MANJEERA MALL - KUKUTPALLY | MANTRA MALL - ATTAPUR | DSL MALL - UPPAL | CCPL - MALKAJGIRI | SUDHA - SHALIBANDA
ASIAN: M CUBE - ATTAPUR | RADHIKA - KAPRA | SHIVA GANGA - GADDI ANNARAM | CINEPLANET - KOMPALLY | CINE SQUARE - UPPAL | MUKTA A2 CINEMAS - NARAPALLY | SHA & SHENSHA - HMT CHINTAL | SWAPNA - KATEDAN | LAXMI KALA CINE PRIDE - MOOSAPET
MOVIE TIME: PLATINUM GACHHIBOWLI | GOLD SPOT AMEERPET
INOORA: VENKATARAMANA COMPLEX - KACHIGUDA
TIVOLI SECUNDERABAD | MOVIE MAX AMR MALL MOULALI | BVK MULTIPLEX VIJAYA LAKSHMI L. B. NAGAR
S2 CINEMAS {WARANGAL} | ASIAN SRI DEVI {HANUMKONDA} | MUKTA SRINIVASA {KARIMNAGAR} | GEETA ASIAN MULTIPLEX {NIZAMABAD} | PVR VENU MALL {NIZAMABAD} | ASIAN TIRUMALA {SURYAPET}.

విజయంవంతమైన 2వ వారం

సంధ్య 70 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 2.00,6.00,9.00
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 4.00PM | Cinépolis డి.ఎస్.ఎల్ - ఉప్పల్ 4.05PM
PVR ఫోరంమాల్ - కూకట్‌పల్లి 5.10PM | Cinépolis మంత్రామాల్ - అత్తాపూర్ 4.05PM
PVR గలేరియా - పంజాగుట్ట 1.10PM | INOX డి.ఎస్.ఎమ్ - మదీనాగూడ 7.50PM
PVR పివిఆర్ - ఎర్రమంజిల్ 11.00PM | INOX సత్వనెక్లెస్ మాల్ - కవాడిగూడ 4.45PM
PVR పివిఆర్ - మూసారంబాగ్ 5.25PM | INOX అశోక - వైజంక్షన్ 4.40PM
Cinépolis మంజీర మాల్ - కూకట్‌పల్లి 4.00PM | AMR ఎఎంఆర్ - మౌలాలి 9.30PM
GEETHA FILM DISTRIBUTORS